01 page 5_01 page 5.qxd 11/4/2026 10:22 PM Page 1

నంద్యాల జిల్లాలో.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

: నవంబర్ 5 తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
: జిల్లాలో 10,61,817 మంది ఓటర్లు.. 1,238 పోలింగ్ కేంద్రాలు
: నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
: సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా : జిల్లా కలెక్టర్

నంద్యాల, నవంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి :
జిల్లాలో రెండో విడత గ్రామీణ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. ఎన్నికల షెడ్యూల్: రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సవరించిన షెడ్యూల్ మేరకు నవంబర్ 5వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, ఏదైనా కారణంతో పునఃపోలింగ్ అవసరమైతే నవంబర్ 6వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అన్నారు. నవంబర్ 7వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందినీ, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎన్నికల గణాంకాలు:నంద్యాల జిల్లాలో మొత్తం 4 రెవెన్యూ డివిజన్లు, 28 మండలాలు ఉన్నాయి. జిల్లాలో 28 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, 20 స్థానాలకు ఎన్నికలు, ఎంపీటీసీ స్థానాలు మొత్తం 377 కాగా, 224 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి అని అన్నారుజిల్లావ్యాప్తంగా పురుషులు, మహిళలు, ఇతరులు కలిపి మొత్తం 10,61,817 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారనీ అన్నారు. ఇందుకోసం 1,238 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా:ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ ప్రాంతాలు, కేంద్రాలను వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సామగ్రి, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ తదితర ఏర్పాట్లు చేపట్టాలనీ తెలిపారు. అతి సమస్యాత్మక ప్రాంతాలు 193, పోలింగ్ కేంద్రాలు 73 సమస్యాత్మక ప్రాంతాలు 129, పోలింగ్ కేంద్రాలు 281 సాధారణ ప్రాంతాలు 170, పోలింగ్ కేంద్రాలు 329.శాంతిభద్రతల పరిరక్షణకు తగిన పోలీసు బలగాలను ఏర్పాటు చేయలన్నారు. మైక్రో అబ్జర్వర్లు, వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లు చేపట్టాలనీ, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. డ్రై డే అమలు:ఎన్నికల నిబంధనల్లో భాగంగా సంబంధిత గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల నిషేధ కాలంలో మద్యం విక్రయాలను నిలిపివేయలన్నారు. నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 5వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు డ్రై డే అమల్లో ఉంటుందన్నారు. ఈ నిషేధం నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ మున్సిపాలిటీలు, బేతంచెర్ల నగర పంచాయతీ ప్రాంతాలు మినహా మిగిలిన జిల్లా గ్రామీణ ప్రాంతాలకు వర్తిస్తుంది. సంబంధిత ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని ఆదేశించారు... ఓట్ల లెక్కింపు కేంద్రాలు:నవంబర్ 7వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కోసం జిల్లాలో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు... 1 వైపీపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్, ఆళ్లగడ్డ... 2.ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నంద్యాల... 3. కేంద్రీయ విద్యాలయ, ఐటీఐ క్యాంపస్, డోన్... 4.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందికొట్కూరు. 5.పీఎస్ అండ్ కేపీఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ/జూనియర్ కళాశాల, బొమ్మలసత్రం, నంద్యాల. 6. ప్రభుత్వ హైస్కూల్, ఆత్మకూరు. ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలన్నారు...

వైఎస్సార్‌సీపీకే.. పట్టం కట్టిన పట్టణ ప్రజలు

- **వందేళ్ళ తర్వాత దూదేకుల దస్తగిరిని వరించిన ఆ పీఠం**
- **బేతంచెర్ల నగర పంచాయితీపై మరోమారు బుగ్గన మార్కే**

బేతంచెర్ల, నవంబర్ 4, ప్రభాతవార్తః
నగర పంచాయితీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టణ ప్రజలు పట్టం కట్టారు. వందేళ్ళ చరిత్రలో బీసీలకు వచ్చిన మొదటి అవకాశంలో నగర పంచాయితీ చైర్మన్‌గా దూదేకుల దస్తగిరి విజయం సాధించారు. హోరా హోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మారో మారు తన మార్కును వేసుకున్నారు. ఈనెల 1న జరిగిన పోలింగ్‌లో అందరి అంచనాలను తారుమారుచేస్తు మూడవ తేది వెలువడిన ఎన్నికల ఫలితాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు విజయధ్వంకా మోగించారు. 28 కౌన్సిలర్‌లలో 18 కౌన్సిలర్లను కైవసం చేసుకోవడంతో పాటు చైర్మన్ గిరిని సైతం వైఎస్సార్‌సీపీనే కైవసం చేసుకుంది. అధికార కూటమి తరుపున టీడీపీ చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన లోకేష్ గౌడ్‌పై వైఎస్సార్‌సీపీ చైర్మన్ అభ్యర్థి దూదేకుల దస్తగిరి 1502 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం అర్థరాత్రి అధికారులు డిక్లరేషన్ ఫొను దూదేకుల దస్తగిరికి ఆర్వో హరిప్రసాద్ అందజేయడం జరిగింది. పోలింగ్ నాటితో కౌంటింగ్ రోజు చోటుచేసుకున్న వివిధ పరిణామాల నేపధ్యంలోను వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, యువ నాయకులు బుగ్గన అర్జున్‌రెడ్డి ఎన్నికలపై మాపిన చాతుర్యమే తన విజయానికి కారణమని చైర్మన్ అభ్యర్థిగా గెలుపొందిన దూదేకుల దస్తగిరి వెల్లడించారు. ఎట్టకేలకు గత వందేళ్లుగా

బుగ్గన కుటుంబీకుల కనుసన్నల్లో నడుస్తున్న బేతంచెర్ల పంచాయితీ మారోమారు వారి మార్కునే వేసుకోవడంతో పంచాయితీ విషయంలో బుగ్గన కుటుంబీకులకు ఎదురులేదని వారి మద్దతు ఉంటేనే పంచాయితీలో విజయం సాధ్యమవుతుందని నిరూపించుకున్నారు. ఏది ఏమైనా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ, ఎస్పీ సునీల్ షోరాణ్, ఆర్వో హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తికావడంతో అన్ని రాజకీయ పార్టీలు ఊపిరిపీల్చుకున్నాయి. వందేళ్ళ తర్వాత బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దూదేకుల దస్తగిరి ఎలాంటి పాలన పరమైన ముద్ర వేస్తాడో అన్నది వేచిచూడాల్సిందే.

కోట్ల సుజాతమ్మ సన్మానించిన.. టిడిపి నాయకులు

డోన్ నవంబర్ 4 ప్రభాతవార్త :
మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికైన కోట్ల సుజాతమ్మ ను బుధవారం టిడిపి నాయకులు ఆమెకు సన్మానం చేశారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పట్టణ సమస్యలన్నీ ఏమైన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని నాయకులకు హామీ ఇచ్చారు ఇకనుండి ప్రతి వార్డులలో తిరుగుతూ ప్రతి సమస్యను తన దీగా భావించి అభివృద్ధి చేస్తానా నీ తన పైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా అభివృద్ధి చేసి చూపిస్తానాన్ని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

: ప్రతి కేంద్రం పరిధిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు
: శాంతియుత ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త:
జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలు, క్రమశిక్షణ కొనసాగించేందుకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో నలుగురికి మించి వ్యక్తులు గుమిగూడరాదని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే విధంగా గుంపులుగా చేరడం వంటి చర్యలకు అనుమతి లేదని, ఎన్నికల నిబంధనలు, నిషేధాజ్ఞలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

23వ వార్డు రీకౌంటింగ్‌లో అక్రమాలు జరిగాయి -వైసీపీ

- **59 ఓట్ల మెజార్టీని తారుమారు చేశారు**
- **మంత్రి టీజీ భరత్ ఒత్తిడితోనే ఫలితాల్లో మార్పు - ఎస్వీ మోహన్‌రెడ్డి**
- **23వ వార్డులో రీకౌంటింగ్, రీ పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు**

కర్నూలు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్తః
కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా జోహరాపురం పరిధిలోని 23వ వార్డు కౌంటింగ్‌లో అక్రమాలు జరిగాయని తొలుత వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎస్ వెంకటరమణ 59 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ప్రకటించి అనంతరం రీ కౌంటింగ్ పేరుతో ఫలితాన్ని తారుమారు చేశారని విమర్శించారు. ఈసందర్భంగా కలెక్టరేట్ ఎదుట వైసీపీ నాయకులు, 23వ కార్పొరేటర్ అభ్యర్థి వెంకటరమణ నిరసన తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ ఒత్తిడితో రీకౌంటింగ్ నిర్వహించి టీడీపీ అభ్యర్థి 35 ఓట్ల మెజార్టీతో గెలిచినట్లు ప్రకటించారని ఆరోపించారు. మంత్రిస్థాయిలో ఉండి ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడడం సరికాదని విమర్శించారు. అధికార యంత్రాంగం అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించిందని ఆరోపించారు. టీడీపీ నేతల దాడులు, బెదిరింపులను పార్టీ నాయకులు పోరాటం చేశారని ప్రలోభాలకు లొంగకుండా నిలబడిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల్లో 11 మంది విజయం సాధించారన్నారు. ఎన్నికల వ్యవస్థను కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. ఇద్దరు దళిత అభ్యర్థులు, ఒక బీసీ అభ్యర్థికి అన్యాయం జరిగిందని విమర్శించారు. 23వ వార్డులో జరిగిన కౌంటింగ్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వెంకటరమణ తెలిపారు. 23వ వార్డులో రీకౌంటింగ్‌తో పాటు రీపోలింగ్ నిర్వహించాలన్నారు. మంత్రి టీజీ భరత్ ఈసవాల్‌ను స్వీకరించాలని లేనిపక్షంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అందోళనలు

కూటమి ప్రభుత్వంపై.. ప్రజా వ్యతిరేకత స్పష్టమైంది..!

- **రైతు కంట కన్నీరు తెప్పిస్తున్న చంద్రబాబు**
- **బైరెడ్డి సిద్ధార్థరెడ్డి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకత స్పష్టమైందని, రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన చైర్ పర్సన్ షేక్.ఫాతిమాబీ, కౌన్సిలర్స్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.

నందికొట్కూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:
బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త డా.దారా సుధీర్ మున్సిపల్ ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి చైర్మన్ తో పాటు 23 మంది కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీ గెలించినందుకు పట్టణ ప్రజలకు వారు శిరస్సు వంచి ధన్య వాదాలు తెలిపారు. ఈ సంధర్భంగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతు నందికొట్కూరు ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు కూటమి ప్రభుత్వాని గుణపాఠం అంటూ ఆయన మండిపడ్డారు. ఎన్నికలలో హామి ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అట్టర్ ప్లాప్ అయ్యాయని, కేసి కెనాల్‌కు నీరు ఇవ్వకుండా పరిశ్రమలకు, ఇతర ప్రాంతాలకు తరలించి ఈ ప్రాంత రైతులకు కంట కన్నీరు తెప్పిస్తున్నారని, ఇక్కడి అధికార పార్టీ నాయకులు ఏమి పట్టించుకోవడంలేదన్నారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూచి నందికొట్కూరులో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అలజడులు, రెచ్చగొట్టే ప్రయత్నాలు, దొంగ ఓట్లుకు పాల్పడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని దీనిని ప్రజలు తమ ఓటుతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. 5న జరిగే జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం ఇదే వీర్పు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలక మండలి ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, పట్టణాభివృద్ధికి అందరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షేక్.ఫాతిమాభీ, వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అహ్మద్, నూతన కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు | నంద్యాల వార్త

5 నవంబర్ 2026 గురువారం పేజీలు 4

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు.. సర్వం సిద్ధం..!

- **నేడు 26 జడ్పీటీసీ, 358 ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్**
- **ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్..**
- **1,432 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్..**
- **నవంబర్ 7న ఓట్ల లెక్కింపు**

కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :
జిల్లాలో నవంబర్ 5న నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండో సాధారణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 432 ఎంపీటీసీ స్థానాలకు గాను 74 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 358 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా 26 జెడ్పీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. జెడ్పీటీసీ స్థానాలకు 97 మంది, ఎంపీటీసీ స్థానాలకు 907 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జిల్లాలో మొత్తం 12,50,166 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 6,21,167 మంది పురుషులు, 6,28,834 మంది మహిళలు, 165 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. నవంబర్ 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది.

జిల్లావ్యాప్తంగా 648 ప్రాంతాల్లో 1,432 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 299 అతి సున్నితమైన, 398 సున్నితమైన, 735 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అన్ని కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు తదితర కనీస సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 697 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 735 కేంద్రాల్లో వీడియోగ్రఫీ ఏర్పాటు చేశారు. సున్నిత, అతి సున్నిత కేంద్రాల్లో పర్యవేక్షణకు 255 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. సీసీ కెమెరాల ద్వారా తాను, ఎన్నికల సంఘం పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 1,575 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,578 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 5,128 మంది ఇతర పోలింగ్ అధికారులు కలిపి మొత్తం 8,281 మంది సిబ్బందిని నియమించారు. ఓట్ల లెక్కింపు కోసం 2,172 మంది సిబ్బందిని కేటాయించారు. ఓటర్ స్లిప్ ఉన్నా లేకపోయినా ఓటు వేసేందుకు 20 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా చూపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు తదితర గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎన్నికలను స్వేచ్ఛాయు తంగా, నిష్పాక్షికంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

భవితను తీర్చిదిద్దే "ఓటు"..!

ఎంతో పవిత్రమైనదిగా భావించాలి మన 'ఓటు'..
'అవినీతి'తో మలిన పర్చి 'ఓటు'కు అసలే తేవద్దు 'చేటు'..
'ఓట్లసీజన్' వచ్చిందంటే చాలు ..
నేతలకు వస్తుంది 'తలపోటు'..
లక్షలాది రూపాయిలు ఖర్చు పెట్టి
నడుస్తారు 'రాంగ్‌రూట్'..
'రాంగ్‌రూట్' నడిస్తే..
మన భావి జీవితాలపై పడేను వేటు..!
దేశ సమాగ్రాభివృద్ధిపై కూడా
తప్పక పడుతుంది 'స్వార్థపు కాటు'..
'నిస్వార్థ నాయకులు' ఎన్నికయ్యేటట్లు
మనం పడాలి కదా పాటు!
'నీతి నిజాయితి' గల నేతలకే వేయాలి..
మన 'పవిత్రమైన ఓటు'
'తాత్కాలిక ఉపశమనం' కోసం
'పాట'కు పెట్టరాదు 'మనఓటు'..!
పెట్టారో ఐదేళ్ల పాటు గీయబడుతుంది
దురదృష్టపు గీటు..
ఎన్ని కష్టాలొచ్చినా అసలే ఎక్కొద్దు 'అవినీతి బోటు'!
'తూటుబడ్డ బోటు' తప్పక చూపిస్తుంది..నిండా 'మునిగే చోటు'
ఏ ఎన్నికలొచ్చినా, సదా సద్వినియోగపరచుకోవాలి 'మనఓటు'..
దేశ భవిష్యత్తు, మన భవిష్యత్తు, తీర్చి దిద్దుతుంది 'మనఓటు'..

కోసిగి, ప్రభాతవార్త

02 page 5_02 page 5.qxd 11/4/2026 10:23 PM Page 1

ఓటరు నిర్ణయంతో.. నేడు జడ్పీటీసీల భవితవ్యం

- కోసిగి జడ్పీటీసీ బరిలో యువ నాయకులు..
- ఇరు పార్టీల అభ్యర్థులకు తొలిసారి రాజకీయ పరిణామం..

కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త :

మండల ప్రాదేశిక సంస్థలకు సంబందించి ప్రచారం బుధవారంతో ముగిసింది.. ఇక ఓటరు నిర్ణయం పైనే గెలుపు అనేదిఆధార పడి ఉంది..కోసిగి మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించి ప్రచారం మంగళవారంతో ముగిసింది..కాగా మండలంలోని ఉన్న 20 ఎంపీటీసీలకు సంబందించి ఇరు పార్టీల నేతల ఒప్పందం చేసుకుని ఎంపీటీసీలను పంచుకున్నారు..దీంతో ఉన్న 20ఎంపీటీసీలలో 7 ఎంపీటీసీలను వైకాపాకు ఇచ్చి 12 ఎంపీటీలను టీడీపీ తీసుకోగా, మిగిలిన ఒకఎంపీటీసీ కూటమిలో భాగమైన బిజేపికి ఇచ్చారు.. దీంతో ఎంపీటీసీలకు పోటీ లేకుండా సజావుగా ఏకగ్రీవం చేసుకునా ్నారు..కాగాజడ్పీటీసీకి సంబందించి ఇరు పార్టీల అభ్యర్థులు బరిలో నిలిచి గత వారం రోజులుగా ఎవరికి వారే ప్రచారం ముమ్మరం చేసుకునా ్నారు..అయితే గురువారం ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇరు అభ్యర్థులకు ఓటరు నిర్ణయమే తుది గెలుపుగా నిలిచింది. వైకాపా నుండి కోసిగి దొరల వంశానికి చెందిన శ్యాంసుందర్‌రాజు దొర బరిలో నిలువగా, టీడీపీ నుండి జిల్లా అధ్యక్షురాలు గుడిసెకృష్ణమ్మ సోదరి కుమారుడు గిరయ్యగారి జ్ఞానేష్ జడ్పీటీసీ బరిలో నిలిచారు..గతంలో నుండే దొరల వంశస్తులు ప్రజల మధ్య ఉంటూ కోసిగి మండలంలోనే ఒక పేరును సంపాదించుకున్నారు..దీంతో జడ్పీటీసీ బరిలో ఉన్న శ్యాంసుందర్‌రాజు దొర తన తాతల జ్ఞాపకాలను ప్రజల మధ్య వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు..ఇక కూటమిలో ఉన్న జ్ఞానేష్ కూడా తన తాతల నుండివస్తున్న రాజకీయ పరిచయాన్ని, అంతేకాక తన చిన్నమ్మ కృష్ణమ్మ జిల్లా స్థాయిలో టీడీపీ అధ్యక్షురాలుగా ఉంటూ తెలుగుదేశంపార్టీని ముందుకు తీసుకెళ్తూ తన సోదరి కుమారుడు జ్ఞానేష్‌ను గెలిపించాలని ప్రచారంలో పాల్గొనడం జరిగింది..అలాగే వైకాపాఅభ్యర్థి శ్యాంసుందర్‌దొరకు మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మద్దతుతో పాటు మండల వైకాపా నాయకుడు ముర్రీమోహన్‌రెడ్డి దొర వెంట ఉంటూ ప్రచారంలో పాల్గొంటూ దొర తరుపున ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది..ఈ నేపథ్యంలో గురువారంజరుగుతున్న కోసిగి జడ్పీటీసీ ఎన్నికల్లో కోసిగి మండల ప్రజలు, ఓటర్లు ఎవ వ్వరివైపు మొగ్గు చూపుతారోనని ఉత్కంఠ నెలకుంది..అయితే ఓటుపై అవగాహన ఉన్న ఓటరు తాము వేసే ఓటు ద్వారానే జడ్పీటీసీ ఎవరనేది నిర్ణయించేందుకు సిద్ధం అవుతున్నా ్నారు..మరి ఈ జడ్పీటీసీ ఎని కల్లో కోసిగి ప్రజలు ఇచ్చే తీర్పుపైనే ఇరు పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు..

ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి

- సీఐ చంద్రబాబు

గోనెగండ్ల,నవంబరు,4,ప్రభాతవార్త :

ప్రతి ఒక్క పోలీస్ ఉద్యోగి ఎన్నికలకు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సీఐ చంద్రబాబు కోరారు. గురువారం మండలంలో జరనున్న ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల విధి నిర్వహణ కోస ం వచ్చిన పోలీసు అధికారులతో బుధవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్ ప్రాంగనం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చూడలని సిబ్బందిని కోరారు.లా అండ్ ఆర్డర్‌ను దిక్కురిస్తే ఎంతటి వారి పైనైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో ఎన్నికల కోసం ముగ్గురు ఎస్ఐలు, ఇద్దరు సీఐలు,65 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

-ఓటు హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోండి ఃసీఐ చంద్రబాబు

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సీఐ చంద్రబాబు కోరారు.ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో అడ్డంకులు వస్తే అక్కడే ఉన్న పోలీసులను సంప్రదించాలని కోరారు.

కటిక చీకట్లో 21వ పోలింగ్ స్టేషన్ సిబ్బంది

రుద్రవరం,నవంబర్ 4,ప్రభాతవార్త:

నేడు జరగబోయే ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలకు సంభంధించి మండలంలోని 21వ పోలింగ్ స్టేషన్ 21వ పోలింగ్ స్టేషన్ చందలూరు గ్రామంలో కటిక చీకట్లో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న దుస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యంతో పోలింగ్ స్టేషన్లో ఓటు వేసేందుకు వచే ఓచ ప్రజలకు కనీస సౌకర్యాలను ఇంత వరకు ఏర్పాటు చేయకపోవడమే కాక ఎన్నికల నిర్వహణకు వచ్చిన సిబ్బంది తమ వెంట తెచ్చుకున్న ఎన్నికల సామాగ్రికి భద్రత కూడా అధికారులు కల్పించడం లేదని ఎన్నికల సిబ్బంది తెలుపుతున్నారు. కనీస అవసరమైన విద్యుత్ త్రాగు నీరు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులు తెలుపారు.

జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సర్వసిద్ధం

రుద్రవరం,నవంబర్ 4,ప్రభాతవార్త:

మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం 14 ఎంపిటిసిలకు, ఒక జడ్పీటిసి నిర్వహించే ఎన్నికలకు సర్వసిద్ధం చేయడం జరిగిందని ఆర్వో డాక్టర్.మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలో జరగబోయే ఎంపిటిసి, జడ్పీటిసిల ఎన్నికలకు సంభంధించినటువంటి బ్యాలెట్ పేపర్లను మరియు బ్యాలెట్ బాక్సులను ఆయా పోలింగ్ బూతుల అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారులకు సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క ఓటరు అధికారులకు సహకరించి తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగవీణ, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, పి.ఆర్.ఏ.ఈ. కమాల్‌సాహెబ్, ఈసీ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 8న రవ్వలకొండపై స్వాతి వేడుకలు

: శ్రీ పావన నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు
: భక్తులందరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలి

బనగానపల్లె, నవంబర్ 4, ప్రభాతవార్త:

పట్టణంలోని భానుముక్కల గ్రామ సమీపంలో రవ్వలకొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ ఆదివారం స్వాతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలిపారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వేడుకల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం మంగళవాయిద్యాల నడుమ స్వామివారికి సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అనంతరం తులసీదళాలతో అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆకుపూజ తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని తమ కోరికలను విన్నవించుకొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.అదేవిధంగా అదే రోజు దేవస్థాన ట్రస్ట్ బోర్డు సమావేశంనిర్వహించనున్నట్లు తెలిపారు. ట్రస్ట్‌లో తొమ్మిది మంది శాశ్వత సభ్యులు ఉన్నారని, వారందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు.ఈ ఆలయానికి ప్రత్యేక ఆధ్యాత్మిక విశిష్టత ఉందని బాలిశెట్టి పావన నరసింహమూర్తి వివరించారు. ఆలయ ప్రాంగణంలో నవ నారసింహులు, నవగ్రహాలు, పుట్టు శిల, పుట్ట, నాగులు, స్వయంభూ శివలింగం, శ్రీకృష్ణుడి విగ్రహాలతో పాటు తన తల్లిగారి విగ్రహం ఉండటం విశేషమన్నారు. గర్భగుడిలోకి ప్రవేశించే ముందు తన తల్లిగారికి పూజలు నిర్వహించిన అనంతరమే స్వామివారిని దర్శించుకుంటానని తెలిపారు.స్వాతి వేడుకలను భక్తులందరూ సద్వినియోగం చేసుకొని స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి కోరారు.

ఘనంగా చల్లా భగీరథరెడ్డి నాలుగో వర్ధంతి

: మీ జ్ఞాపకాలే నా ధైర్యం.. మీ ఆశయాలే నా మార్గం
: చల్లా శ్రీలక్ష్మి భావోద్వేగ నివాళి

బనగానపల్లె నవంబర్ 4, ప్రభాతవార్త:

ప్రజా సేవే ధ్యేయంగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి నాలుగో వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం అవుకులోని చల్లా ఫామ్‌హౌస్‌లో ఉన్న చల్లా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి చల్లా శ్రీలక్ష్మి, తన ఇద్దరు కుమారులు చల్లా రాజ్యాభిషేక్ రెడ్డి, చల్లా జూనియర్ రామకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి చల్లా భగీరథరెడ్డి ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం చల్లా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. భౌతికంగా తమకు దూరమై నాలుగేళ్లు గడిచినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ తమ హృదయాల్లో సజీవంగా ఉంటాయని భావోద్వేగంగా పేర్కొన్నారు. అవుకు నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతిగా, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేసిన తన భర్త చూపిన ప్రజాసేవా మార్గం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.దివంగత చల్లా రామకృష్ణారెడ్డి, చల్లా భగీరథరెడ్డి చూపిన ప్రజాసేవా బాటలోనే తాను ముందుకు సాగుతానని, వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీలక్ష్మి కుటుంబ సభ్యులు, అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని దివంగత చల్లా భగీరథరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మంత్రాలయం, నవంబరు 04, ప్రభాతవార్త:

పెద్దకడబూరు మండలం చిన్నతుంబలం గ్రామానికి చెందిన చాకలి తిక్కయ్య(45) బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. చాకలి తిక్కయ్య తన మోటార్ సైకిల్‌పై చిన్నతుంబలం నుంచి మాలపల్లి గ్రామానికి పనిపై వస్తుండగా దారిలో ఒంగర్ దగ్గర మంత్రాలయం నుంచి ఆదోని వైపుకు వెళ్తున్న కారు వేగంగా, అజాగ్రత్తగా మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చాకలి తిక్కయ్య రోడ్డుపై పడడంతో తలకు, ముఖానికి, నుదుడిపై బలమైన రక్త గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్సల నుంచి కోలుకోలేక మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య శాంతమ్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చాకలి తిక్కయ్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు.

చిరుధాన్యాల వినియోగంతో ఆరోగ్యకరమైన జీవనం

: ఆహార వృథాను అరికట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
: బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో చిరుధాన్యాల ప్రదర్శన

బనగానపల్లె, నవంబర్ 4, ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు-2026లో భాగంగా బుధవారం చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాల ప్రదర్శన, సంప్రదాయ వంటకాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. అలాగే ఆహార వృథా నివారణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో రాగులు, జొన్నలు, సజ్జలు తదితర చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. చిరుధాన్యాల్లో ఉన్న పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు, సంప్రదాయ ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. చిరుధాన్యాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, స్థానికంగా లభించే ఆహార పదార్థాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆహార పదార్థాలను వృథా చేయకుండా అవసరమైనంత మేరకే వినియోగించాలని సూచించారు. తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం, వంటింటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేసుకునే విధానాలను వివరించారు. మిగిలిపోయిన ఆహార పదార్థాలను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని అవగాహన కల్పించారు. సుస్థిర జీవనశైలి అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పాటించడంతోపాటు ప్రకృతికి హాని కలగకుండా జీవించడం అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ జి. నీతమ్మ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు.

ఎన్నికల్లో పోలీసు బందోబస్తుపై అవగాహన

- సమన్వయంతో అప్రమత్తంగా విధులు నిర్వహించాలి: సిఐ. మంజునాథ్..

కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త :

కోసిగిలో జరుగుతున్న జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించి పోలీసు బందోబస్తుపై సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్‌రెడ్డిలుఎన్నికల పోలీసు సిబ్బందికి ఎని ్నకల ప్రక్రియపై అవగాహన కార్యాక్రమాన్ని నిర్వహించారు..కోసిగి మండల పరిదిధిలోని నిర్వహించనున్న జడ్పీటీసీ ఎని ్నకల నేపథ్యంలో ఎని ్నకలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయసంఘటనలకు తావులేకుండా పోలీసు సిబ్బంది నిర్వహించాలని సూచించారు.. అలాగే ఎన్నికల విధుల నిమిత్తం వచ్చిన పోలీసు సిబ్బందికి సమగ్రంగాబ్రీఫింగ్ నిర్వహించి, ఎని ్నకల విధుల్లో తీసుకోవాలల్సిన జాగ్రత్తలు, అప్రమత్తత, విధి నిర్వహణలో పాటించాల్సిన నియమనిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణ తదితర అంశాలపై సూచనలు చేసారు.. ముఖ్యంగా ఓటింగ్ విషయంలో ప్రశాంతంగాజరిగేలా చూడాలనా ్నరు.. అనంతరం సిబ్బందికి కేటాయించిన విధుల పాయింట్లకు వారిని పంపించడం జరిగింది.. ఎని ్నకలప్రక్రియ పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎని ్నకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలాసమన్వయంతో పనిచేయాలని పోలీసులకు సూచించారు..ఈ సందర్భంగా పోలీసు బందోబస్తును వివరించారు..

బందోబస్తు: సిఐలు, కోసిగి సిఐ మంజునాథ్‌తో పాటు తిరుపతి పిటిసి సిఐ చంద్రశేఖర్, ఎస్‌లు రమేష్‌రెడ్డి, ఎఎస్ఐలు నలుగురు, హెడ్‌కానిస్టేబుళ్లు 7 మంది, పోలీసులు 22 మంది, హోమ్‌గార్డులు 14 మంది మొత్తం 50 మంది పోలీసు సిబ్బంది ఎని ్నకలవిధులను నిర్వహిస్తున ్నట్లు సిఐ మంజునాథ్ తెలిపారు..

నేడు స్థానికసంస్థల ఎన్నికలకు అన్నిఏర్పాట్లు పూర్తి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగేష్

పగిడ్యాల, నవంబరు 4,ప్రభాతవార్త : పగిడ్యాల మండలంలో స్థానిక సంస ్థలకు గురువారం నిర్వహించే ఎన్నికలకు సంబంధించి అన్నిఏర్పాటు పూర్తిచేశామనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగేష్, సహాయ రిటర్నిగ్ అధికారులు శివరాముడు, శ్రీమతి సుమిత్రమ్మలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ పగిడ్యాల మండలంలో జెడ్పీటిసి స్థానానికి, 8 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. 10 ఎంటిపిసి స్థానాలు వుండగా అందులో పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి ఎంపిటిసి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయన్నారు. నెహ్రూనగర్ -1,ఎంపిటిసి, నె హ్రూగన్ -2 ఎంపిటిసి స్థానాలకు పగిడ్యాల -1 ఎంపిటిసి, పగిడ్యాల -2, ఎంపిటిసి, పగిడ్యాల -3, ఎంపిటిసి, సంకిరేణిపల్లె ఎంపిటిసి, లక్ష్మాపురం ఎంపిటిసి, ప్రాతకోట ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలకు సబంధించిన సామాగ్రిని సిబ్బందితోపాటు వాహనాల్లో వారికి కేటాయించడంతో పోలింగ్ కేంద్రాకు తరలించామన్నారు. ఎన్నికల నిర్వాహణకు సంబంధించి 196మంది సిబ్బందిని నియమించామనీ, 36మంది పిఓలు, 36మంది ఏపిఓలు, జోనల్ ఆఫీసర్లు ముగ్గురు, రూట్ ఆఫీసర్లు నలుగురు, స్బింది మొత్తం కలిపి 196 మంది ఎన్నికల విదులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సహాయక రిటర్నింగ్ అధికారులు ఎన్నికలను పర్యవేక్షించడం జరుగుతుందనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నగేష్ తెలిపారు.

నేడు స్థానిక పోరుకు సర్వం సిద్ధం

: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
ఃఆర్‌వో వరలక్ష్మి
- 21 ఎంపీటీసీలకు 69 మంది పోటీ

గోనెగండ్ల,నవంబరు,4,ప్రభాతవార్త :

గోనెగండ్ల మండల పరిధిలోని 21 ఎంపీటీసీ స్థానాలకు,ఒక జెడ్పీటీసీ స్థానంకు ఎన్నికలు గురువారం జరగనున్నాయి.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు బుధవారం పూర్తి చేశారు.ఇందుకు గాను 21 ఎంపీటీసీ స్థానాలకు 69 మంది బరిలో నిలవగా జెడ్పీటీసీ స్థానంకు 7 మంది బరిలో ఉన్నారు.మండల వ్యాప్తంగా 59,816 మంది ఓటర్లు ఉన్నారు.ఇందుకు గాను 67 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాట్లు చేశారు.ఇందులో 74 మంది పోలింగ్ ఆఫీసర్‌లు,మరో 74 మంది అసిసెంట్ పోలింగ్ ఆఫీసర్‌లు,సహాయకులుగా 247 మందిని నియమించినట్లు అధికారులు తెలిపారు.మండలంలో 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు.బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ పత్రాలను సరిచూసుకొని బ్యాలెట్ బాక్స్‌లతో తమకు కేటాయించిన గ్రామాలకు అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులతో బయలు దేరారు.

- ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలనిఃఆర్‌వో వరలక్ష్మి

స్థానిక ఎన్నికలలో బాగంగా గురువారం జరుగుతున్న ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్‌వో వరలక్ష్మి కోరారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకునే ందుకు గాను పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాటు చేశామన్నారు.

03 page 5_03 page 5.qxd 11/4/2026 10:24 PM Page 1

విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

: చట్టాలపై అవగాహనతోనే హక్కుల పరిరక్షణ సాధ్యం
: న్యాయ విజ్ఞాన సదస్సులో ప్యానల్ అడ్వకేట్ తులసీశ్వరమ్మ

బనగానపల్లె, నవంబర్ 4 ప్రభాతవార్త :

పట్టణంలోని కంకరగు రెడ్డి డిగ్రీ కళాశాలలో బుధవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవాధికార సంస్థ కమిటీ చైర్మన్, న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని వివిధ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్యానల్ అడ్వకేట్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ కర్నూలు-నంద్యాల జిల్లాల అధ్యక్షురాలు తులసీశ్వరమ్మ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యార్థినులు చదువుతోపాటు చట్టాలపై కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలు, బాలికల భద్రతకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, అవసరమైనప్పుడు న్యాయ సహాయం పొందాలని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి ఉంటేనే తమ హక్కులను కాపాడుకోవడంతోపాటు ఇతరులకు కూడా న్యాయం జరిగేలా సహకరించగలమని వివరించారు. మీడియేషన్ అడ్వకేట్ ఆజం హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని, చట్టాలను గౌరవిస్తూ సమాజంలో క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలపై చైతన్యంతో ఉండాలని తెలిపారు. ప్యానల్ అడ్వకేట్ ముజాహిర్ హుస్సేన్ మాట్లాడుతూ.. న్యాయస్థానాలను ఆశ్రయించకుండానే కొన్ని వివాదాలను పరస్పర చర్చలు, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని వివరించారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తులసిశ్వరమ్మ ఆజామ్ హుస్సేన్ ముజహిర్ హుస్సేన్ సల్మాన్ ఖాన్, మధు, నీలి శివ తదితరులు పాల్గొని ఒక్కొక్కరు ఒక్కో చట్టానికి సంబంధించిన అంశాలను విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కే.జీ.ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సదాశివమూర్తి, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

కృష్ణగిరి,అక్టోబర్4,ప్రభాతవార్త :

కృష్ణగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మినారయణ,అసిస్టెంట్ ఎన్నికల అధికారి యం.పి.డి.ఓ మెహాన్‌కుమార్ తెలిపారు.గురువారం రోజు జరగుమున్న జెడ్.పి.టి.సి ఎన్నికలకు,సోతం ఎర్రగుడి నందు జరగుమున్న యం.పి.టి.సి ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.మండలంలోని 42 బూత్‌లకు 210 మంది ఎన్నికల అధికారులను నియమించినట్లు తెలిపారు.6 రూట్ల ద్వార బూత్‌లను,బ్యాలెట్ బాక్స్‌ను, తరలించడానికి ఏర్పాట్లు చేశామన్నారు.మండలంలోని 37,073 మంది ఓటర్లు ఉన్నారన్నారు.వీరందరికి ఓటు హక్కు వేయడానికి తగిన ఓటరు స్లిప్‌లను,గుర్తింపు కార్డులు పయో గించుకోవచ్చునన్నారు.

హార్టికెల్చర్ అక్రమాల వలలో చిక్కేదెవరు..?

- తెరపై టిపీ..తెర వెనుక ఉన్నదెవరు..?
- హార్టికల్చర్ పనులపై అంబుడ్స్‌మెన్ ఆరా...

తుగ్గలి,నవంబర్ 4,ప్రభాతవార్త:

తుగ్గలి మండలంలో ఉపాది హామీ పథకం కింద చేపట్టిన హార్టికల్చర్ పనుల్లో వెలుగు చూసిన భారీ అవినీతి అక్రమాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ అక్రమాలపై స్పందించిన అంబుడ్స్‌పర్సన్ సురేంద్రకుమార్ ద్వామా పీడీ ఆదేశాల మేరకు స్వయంగా తుగ్గలికి వచ్చి క్షేత్రస్తాఇలో విచారణ చేపట్టారు. పనుల్లో జరిగిన అక్రమాలను కూలంకుశంగా పరిశీలించి త్వరలోనే జిల్లా అధికారులకు సమగ్ర నివేదికను సిద్ధం చేసి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ కుంభకోణానికి సంభంధించి టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ అపరేటర్‌లను సస్పెండ్ చేస్తు అధికారులు వేటు వేశారు. అయితే క్షేత్రస్థాయిలో కేవలం వీరిద్దరిపైనే చర్యలు సరిపోవని, ఈ అవినీతి సామ్రాజ్యాన్ని నడిపిస్తున్న అసలు సూత్రదారులు, తెరవెనుక ఉన్న పై స్థాయి అధికారులపై చర్యలు ఎప్పడన్నది ఇప్పుడు మండలంలో ఉత్కంఠగా మారింది. జిల్లా కలెక్టర్, డ్వామా పీడీ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకొని లోతుగా విచారణ జరిపి కమీషన్ల కోసం ఈ పథకాన్ని సర్వనాశనం చేసిన పై స్తాయి అధికారులపై తక్షణమే రికవరీకి ఆదేశాలిచ్చి ఏ ఒక్క అధికారిని వదలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

- ఆదోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి.విజయభాస్కర్‌రెడ్డి

ఆదోనిటౌన్, నవంబరు 04, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఆదోని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సి.విజయభాస్కర్‌రెడ్డి, ఎఫ్‌బీఓ పి.రఘురాముడు, భాష్యం ప్రిన్సిపాల్ జాఫర్ సూచించారు. బుధవారం పర్యావరణ అనుకూల జీవనశైలి వారోత్సవాలు (బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ వీక్) కింద ఆదోని పట్టణంలోని భాష్యం స్కూల్-2లో విద్యార్థులకు బ్రాంచి చైర్మన్ రామకృష్ణ, మాచాని కవితల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, శక్తి మరియు నీటిని ఆదా చేయడం, అనునిత్యం పర్యావరణ అనుకూల అలవాట్లను పాటించడంపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అడవులను, వన్యప్రాణులను రక్షించుకోవాల్సిన బాధ్యతలు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

దేవనకొండ, నవంబరు 04, ప్రభాతవార్త:

దేవనకొండ మండలంలో గురువారం జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవనకొండలో బ్యాలెట్ బాక్సులను, ఏపీఓలు, సిబ్బందికి ఇచ్చి వారివారి పోలింగ్ కేంద్రాలకు పంపించారు. బుధవారం జాయింట్ కలెక్టర్ నూరుల్‌ఖమర్, రిటర్నింగ్ అధికారి ప్రకాష్, ఎంపీడీఓ జ్యోతి, డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎన్నికల అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఎన్నికలు సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం పీఓలు 71 మంది, ఏపీఓలు 72 మంది, ఓపీఓలు 229 మంది ఉన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం.. కదిలిన యంత్రాంగం

- మండలవ్యాప్తంగా 44,134 మంది ఓటర్లు
- మూడు జోన్లు, ఐదు రూట్లుగా విభజన
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్...

హొళగుంద, నవంబరు 04, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హొళగుంద మండలంలో సర్వం సిద్ధమైంది. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల సిబ్బందిని నియమించి, అవసరమైన ఏర్పాట్లతో యంత్రాంగం సిద్ధమైంది. మండలవ్యాప్తంగా మొత్తం 44,134 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలాన్ని మూడు జోన్లుగా, ఐదు రూట్లుగా విభజించారు. పోలింగ్ విధుల కోసం పీఓ-1గా 54 మంది, పీఓ-2గా 54 మంది, పీఓ-3గా 178 మంది సిబ్బందిని కేటాయించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మనోహర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా సయ్యద్ ఉమర్ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఓటరు స్లిప్పులు అందుబాటులో లేకపోయినా ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటుహక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు వంటి గుర్తింపు పత్రాలను వెంట తీసుకెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

- ఆత్మకూరు ఆర్డీవో వెంకటశివ

పగిడ్యాల, నవంబరు 4,ప్రభాతవార్త :

ఎన్నికల నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలనీ ఆత్మకూరు ఆర్డీవో వెంకటశివ అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఆర్ఓ నగేష్, ఏఆర్ఓలు తహశీల్దార్ శివరాముడు, శ్రీమతి సుమిత్రమ్మ అధ్యక్షతన గురువారం జరగనున్న ఎంపిటిసి, జెడ్పీటిసి స్థానిక సంస్థల ఎన్నికల సిబ్బందికి ఆర్డీవో దశదిశనిర్దేశించారు. పోలింగ్ కేంద్రంవద్ద అభ్యర్థుల పేర్లు సక్రమంగా వున్నాయాలేదా నిశితంగా పరిశీలించి ఏలాంటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలోసెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ వుంటే ఇబ్బంది పడవలసిన పరిస్థితి నెలకొంటుందన్నారు. అధికారులు సమాచారం కోసం ఫోన్ చేసినప్పుడు మాత్రమే మాట్లాడాలన్నారు. భయపడకుండా విధులు నిర్వహించాలనీ రాజకీయ పార్టీల ప్రలోభాలకువత్తాసు పలకరాదన్నారు. సిబ్బంది సక్రమంగా జాగ్రత్తగా విధులు నిర్వహించాలనీ ఆత్మకూరు ఆర్డీవో వెంకటశివ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపిఓలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- 13 ఎంపీటీసీ స్థానాలకు 28 మంది అభ్యర్థులు బరిలో

కర్నూలు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్తః

కల్లూరు మండలంలో నేడు జరగనున్న ఎంపీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో మొత్తం 18 గ్రామాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మండలవ్యాప్తంగా మొత్తం 38,479 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మొత్ం 13 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గోకులపాడు, బస్తిపాడు, బొల్లవరం, చిన్నటేకూరు, కొంగనపాడు, నాయకల్లు, పర్లా-1, పర్లా-2, పెద్ద టేకూరు, సన్నాపురం, తడకనపల్లి, ఉలిందకొండ-1, ఉలిందకొండ-2 ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. పుసులూరు, రేమడూరు గ్రామాలకు సంబంధించి ఎంపీటీసీ స్థానాల వివరాలు కూడ ఎన్నికల పరిధిలో ఉన్నాయి. మొత్తం 28 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు సిద్ధం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ చేపట్టనున్నారు.

విజేత కార్పొరేటర్లకు అభినందనలు

కర్నూలు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్తః

కర్నూలు అర్బన్ పరిధిలో కూటమి తరుపున విజయం సాధించిన 21 మంది కార్పొరేటర్లు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సీనియర్ నాయకులు నందికోట్కూరు టీడీపీ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, టీడీపీ యువ నాయకులు గౌరు జనార్థన్‌రెడ్డిలు కూడ వారిని అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇది అందరి సమిష్టి విజయమని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సూచించారు. తమకు కేటాయించిన వార్డుకు అంకితభావంతో పనిచేస్తు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తు, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని విజేతలకు సూచించారు.

కొత్తపల్లి మండలంలో ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు

కొత్తపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్తః

కొత్తపల్లి మండలంలో నేడు అత్యంత ఉత్కంఠభరితంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ కొనసాగుతుంది. గ్రామీణ రాజకీయాల్లో పట్టు నిలుపుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రసవత్తరంగా మారింది. మండల వ్యాప్తంగా ఉన్న ఒక జడ్పీటీసీ, 9 ఎంపీటీసీ స్థానాలకు వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు కలిసి 25 మంది బరిలో నిలిచారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా, ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు 29 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా 144 మంది సిబ్బందితో పకడ్బందిగా ఏర్పాటు చేశారు. ఈఎన్నికలు మండలంలోని మొత్తం 25,494 మంది ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్ ్నికల్లో ఓటర్ల నాడి ప్రధానంగా స్థానిక అభివృద్ధి, తాగునీరు. రోడ్లు, సంక్షేమ పథకాలు అమలు వంటి అంశాల చుట్టు తిరుగుతుండగా పార్టీల కంటే క్షేత్రస్థాయిలో అభ్యర్థుల వ్యక్ి్తగత బలం ప్రజలతో ఉండే సంబంధాలకే ఓటర్లు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుసో ్తంది. కొత్తపల్లి మండలంలో ప్రధాన పార్టీల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనడంతో ప్రతిస్థానానికి నువ్వా నేనా అన్నట్లు పోరు కొనసాగుతుంది. గెలుపోటములు కేవలం పార్టీల బలంపైనే కాకుండా చివరి నిమిషంలో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు రప్పించే వ్యూహాలపై ఆధారపడి ఉన్నాయి. ఏకగ్రీవాలు కాకుండా పోలింగ్ ద్వారా జరుగుతున్న ఈస్థానాల్లో మెజార్టీ సాధించి మండల పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన ్న ప్రధాన పార్టీలు సర్వశక్తులు ఒడ్డుతుండడంతో నేటి ఎన్నికల తీర్పు స్థానిక రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో అన్న అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పాములపాడు, నవంబర్ 4, ప్రభాతవార్తః

పాములపాడు మండలంలో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్వో ఎంఎన్‌వి రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు 38 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలను తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్ల్ల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఆర్వో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సేంద్రీయఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తులు ఆరోగ్యకరం

పగిడ్యాల,నంబరు 4,ప్రభాతవార్త :

సేంద్రీయ ఎరువులతో పడించిన ఆహార ఉత్పత్తులు ఆరోగ్యకరమనీ నంద్యాల భూసారపరీక్షకేంద్రంటెక్నికల్ ఏఓ సేమసుందర్,ఏపిఎం కళావతి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో కిచెన్‌గార్డన్, ఎటిఎం మాడల్ పరిశీలించారు.అనంతరంవారు ఆట్లాడుతూ రసాయనిక ఎరువులతో పండించిన ఆహార ఉత్పత్తుల వల్ల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశంవుంటుంది, కావునసేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యకరమన్నారు. చిరుదాన్యాలు ,పెరటితోటలు వేసుకుని ఆరోగ్యకరమైన ఉత్పత్తులనుపండించుకోవాలనీ పొదుపు మహిళలకు అవగాహన కల్పించారు. పొదుపు మహిళలచే ప్రతిజ్ఞచేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,పొదుపు మహిళలు పాల్గొన్నారు.

రాఘవ సరోవర ప్రాజెక్టుకు భూమిపూజ

మంత్రాలయం, నవంబరు 04, ప్రభాతవార్త:

మంత్రాలయంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రాఘవ సరోవర ప్రాజెక్టుకు బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రాఘవేంద్రస్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామిజీ వారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రాలయంలో సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా పచ్చదనంతో కూడిన సుందరమైన కృత్రిమ సరస్సును నిర్మించడంతో పాటు ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ అవగాహన, ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థ స్వామిజీ విచ్చేసి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శ్రీ మదన్ పాటిల్ రాఘవ సరోవర ప్రాజెక్టు నిర్మాణానికి రూ.25 లక్షల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమానికి డాక్టర్ సి.ఎస్.మంజునాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు, దాతలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాఘవ సరోవర ప్రాజెక్టు పూర్తయితే మంత్రాలయానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు ప్రశాంతమైన ప్రకృతి వాతావరణం అందుబాటులో రానుంది.

స్థానిక ఎన్నికల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు

: విధులకు ఆటంకం కలిగించిన అక్రమాలను పాల్పడిన కఠిన చర్యలు : సి.ఐ

క్రిష్ణగిరి,అక్టోబర్4,ప్రభాతవార్త :

ఎన్నికల విధులకు ఎవరైనా ఆటంకం కలిగించిన,అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని వెల్దుర్తి సి.ఐ యుగంధర్ అన్నారు.బుధవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో పాత్రికేయు ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు అన్ని పోలీంగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీ సు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎవరైన అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవన్నారు.రౌడిమూకలు బెదిరింపులు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సైక్లింగ్ ఫోర్స్, స్పెషల్ ఫోర్స్, ఏ.పి.యస్.పి పోర్స్,6 మెబైల్‌టీమ్‌లు,ఉంటాయన్నారు.ఒకరు డి.యస్.పి,3సి.ఐలు, 3యస్.ఐలు,56 సిబ్బంది మంది అందుబాటులో ఉంటాయన్నారు. ఎక్కడైన సమస్యజరిగితే క్షణాల్లో అక్కడ సిబ్బంది ఉంటారన్నారు.కటారుకొండ,సొత్రం ఎర్రగుడి వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందన్నారు.ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పెర్కొన్నారు.

04 page 5_04 page 5.qxd 11/4/2026 10:25 PM Page 1

నంద్యాలలో కూటమి కుంపటి.. బోణీ కొట్టని జనసేన ..!

: పొత్తు ధర్మం గాలికొదిలేసారా బీఫారాల రచ్చతో గాజు గ్లాసు నిండా మునిగిందా?
: మిత్రపక్షమే వెన్నుపోటు.. భగ్గుమంటున్న.. జనసేన శ్రేణులు
: ఓట్ల చీలికతో చేజేతులా చేజారిన వార్డులు..

నంద్యాల, నవంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర స్థాయిలో పాలనలో అడుగులు కలిపినా.. క్షేత్రస్థాయికి వచ్చేసరికి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వ్యవహరిస్తూ మిత్రపక్షానికే ఎసరు పెట్టారు నంద్యాల తమ్ముళ్లు! కూటమి ధర్మం పేరుతో జనసేనను నిండా ముంచేశారన్న ఆగ్రహావేశాలు స్థానిక గాజుగ్లాస్ కేడర్‌లో పెల్లుబుకుతున్నాయి. నంద్యాల పురపోరు ఫలితాల్లో జనసేన ఖాతా తెరవకపోవడంపై ఆ పార్టీ శ్రేణులు రగిలిపోతున్నాయి. గెలుపు అవకాశాలు పుష్కలంగా ఉన్న వార్డుల్లో టీడీపీ నేతలు వ్యవహరించిన ఒంటెత్తు పోకడలే కొంపముంచాయని జనసేన నేతలు బాహాటంగానే మండిపడుతున్నారు. ఒప్పందం తుస్సు.. బీఫారాల చిచ్చు! మున్సిపల్ ఎన్నికల సీట్ల సర్దుబాటు సమయంలో కూటమి ఒప్పందం ప్రకారం జనసేనకు కేటాయించిన స్థానాల్లో టీడీపీ నేతలు తెరవెనుక రాజకీయాలు నడిపించారన్న విమర్శలు తీవ్రమయ్యాయి. పొత్తు కుదిరిన స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులకు ఏకపక్షంగా బీఫారాలు జారీ చేయడం, ఆ తర్వాత వారిని బుజ్జగించి కట్టడి చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో గందరగోళం నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసినా టీడీపీ రెబెల్స్‌ను దించకుండా ప్రత్యక్షంగా తలపడేలా చేయడం వెనుక స్థానిక పచ్చ నేతల వ్యూహాత్మక కుట్ర దాగి ఉందని జనసేన నేతలు వాపోతున్నారు. చీలిపోయిన ఓటు బ్యాంకు.. ఫ్యాన్‌కు లాభం! ముఖ్యంగా 17వ వార్డు, 20, 21, 23, 36వ వార్డుల్లో ఇరు పార్టీల మధ్య రాజీ కుదరక ముఖాముఖి తలపడటంతో కూటమి ఓటు బ్యాంకు రెండుగా చీలిపోయింది. 17వ వార్డులో జనసేన అభ్యర్థి రాచమడుగు లక్ష్మీదేవి బరిలో నిలిస్తే, ఆమెకు పోటీగా టీడీపీ నుంచి ఎస్. విజయమ్మను నిలబెట్టడం కేడర్‌ను అయోమయానికి గురిచేసింది. ఇదే తీరు మిగిలిన వార్డుల్లోనూ పునరావృతమైంది. సునాయాసంగా విజయం సాధించాల్సిన వార్డుల్లో కూడా మిత్రపక్షమే మోకాలడ్డటంతో ఓట్లు చీలి ప్రత్యర్థి పార్టీ లాభపడిందని, జనసేన బోణీ కొట్టకుండా చేజేతులా ముంచేశారని పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద్దల మౌనం.. కేడర్‌లో అసహనం పొత్తు ధర్మానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ బీఫారాలు పంచిపెట్టినా టీడీపీ అధిష్ఠానం చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని జనసేన శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. కేవలం తమ పార్టీ అభ్యర్థుల ఓట్లకు గండి కొట్టేందుకే ఈ కుట్ర పన్నారని, ఇప్పటికైనా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నంద్యాల పరిణామాలపై దృష్టి సారించి తమకు జరిగిన అన్యాయంపై టీడీపీ అధిష్ఠానంతో తేల్చుకోవాలని స్థానిక నేతలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ ఎన్నికలకు.. సర్వం సిద్ధం

: పోలింగ్ కేంద్రాల్లో డ్రోన్ కెమెరాలతో పరిశీలన.
ఆదోని నవంబర్ 4 ప్రభాతవార్త :

నేడు జరుగనున్న జడ్పీటిసి ఎంపిటిసి ఎన్నికలకు సంబంధిత అధికారులు సర్వం సిద్ధం చేశారు ఆదోని మండలం వన్ లో 40, 519 మంది ఓటర్లు ఉండగా దానిలో పురుషులు 2025 మహిళా ఓటర్లు 20251 మంది ఉన్నారు ఈ మండలంలో మొత్తం 14 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు జరుగునున్నాయి వివిధ పార్టీల నుండి ఎంపీటీసీ స్థానాలకు 42 మంది అభ్యర్థులు ఒక జడ్పిటిసి స్థానానికి ఏడు మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు ఆరు రూట్లు మూడు జోన్లుగా ఏర్పాటు చేశారు 46 పోలింగ్ కేంద్రాలు ఉండగా 6 కేంద్రాలు అత్యంత సమస్యాత్మక 14 సమస్యత్మక కేంద్రాలుగా గుర్తించారు ఆదోని మండలం టు లో 50383 మంది ఓటర్లకు గాను పురుషులు 25 121 మహిళా ఓటర్లు 25248 ఇతరులు 14 మంది ఓటర్లు ఉన్నారు ఈ మండలంలో 17 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్పిటిసి స్థానానికి నేడు ఎన్నికలు జరుగుతున్నాయి జడ్పిటిసి స్థానానికి ఐదు మంది అభ్యర్థులు ఎంపిటిసి స్థానాలకు 51 మంది అభ్యర్థులు వివిధ పార్టీల నుండి పోటీలో ఉన్నారు ఆరు రూట్లు మూడు జోన్లుగా అధికారులు ఏర్పాటు చేశారు ఈ మండలంలో 55 పోలింగ్ కేంద్రాలకు గాను 9 అత్యంత సమస్య ఆత్మక కేంద్రాలు 28 సమస్యత్మక కేంద్రాలను అధికారులు గుర్తించారు రెండు మండలాలకు పిఓ ఏపిఓ ఓ పి ఓ తో కలసి దాదాపుగా 550 మందికి పైగా సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటున్నారు 114 మంది వివిధ ప్రాంతాలలో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అడిషనల్ ఎస్పీ ఒకరు డిఎస్పీలు ఇద్దరు 12 మంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు 18 మంది సబ్ ఇన్స్పెక్టర్లు 250 మంది పోలీస్ సిబ్బందితోపాటు మూడోంచెల భద్రతతో రెండు మండలాలకు గాను పోలీసులు 15 రూట్లు సిద్ధం చేశారు 6 స్ట్రైకింగ్ ఫోర్స్ మరికొన్ని ఫోర్సులను అందుబాటులో ఉంచుకున్నారు ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రం డ్రోన్ కెమెరాల నిఘా పర్యవేక్షణలో ఎన్నికలు జరిగేందుకు పోలీసులు సర్వం సిద్ధం చేశారు.

ఎన్నికల భద్రతపై .. ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

: పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల తనిఖీ
: సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం కోడుమూరు, కుర్నూరు, కప్పట్రాళ్ల, హోసూరు, ఆస్పరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తును తనిఖీ చేసి విధుల్లో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండా సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, సీఐలు మధుసూదన్ రావు, తబ్రేజ్, శేషయ్య, ధనుంజయ, మన్సూరుద్దీన్, నాగరాజారావు, కోడుమూరు ఎస్సై దీవై స్వామి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లఘించి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

జూపాడుబంగ్లా, నవంబర్ 4, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్ నికల నేపధ్యంలో అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు తెలిపారు. జూపాడుబంగ్లాలోని మద్యం దుకాణాలను, అన్ని గ్రామాలోని కల్లు దుకాణాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో సీజ్ చేసిన మద్యం దుకాణాలు,కల్లు దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలు పూర్తైత వరకు మద్యం,కల్లు దుకాణాలు బంద్‌లో వుంటాయన్నారు.ఎన్నికల నేపధ్యంలో నిబంధనలకు లోబడి మద్యం విక్రయాలపై ఆంక్షలు విధించడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రకియ ముగిసిన అనంతరం కలెక్టర్ ఆదేశాల మేరకు తిరిగి మద్యం దుకాణాలు తెరుచుకోనున్నయన్నారు. అక్రమ మద్యం విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప ్పవని హెచ్చరించారు. ఎవరైనా మద్యం అమ్ముతూ పట్టుబడితే వారిపై సంబందిత సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిత, ట్రైనీ ఎస్ఐ మణిబాబు, సిబ ్బంది పాల్గొన్నారు.

రాజారెడ్డికి రుణపడి ఉంటాం

డోన్ నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రుణ పడి ఉంటామని కౌన్సిలర్లు సాదిక్ శ్రీలత గోపాలపురం రాధిక మోలాలి బుర్ర రామా దేవి వడ్డే శ్రీనివాసులు అన్నారు బుధవారం వైసిపి కార్యాలయం నందు మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి లకు గజ మాలతో సత్కరించారు అనంతరం గెలిచిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గెలవడం ముఖ్యం కాదు పట్టణ ప్రజలకు సేవలు చేయాలి అన్యాయని ఎదరించాలని సూచించారు అదేవిధంగా గెలిచిన ప్రాంతంలో ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకోవాలని వారికి సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని ఆదేశించారు మనము చేసిన సేవలే ప్రజలకు పేర్కొన్నారు టిడిపి కుట్రలను ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు.. పటిష్ట బందోబస్తు

: 2,155 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
: ఫ్యాక్షన్ గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
: నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :

జిల్లావ్యాప్తంగా గురువారం జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు నాలుగు సబ్‌డివిజన్ల పరిధిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 94 అత్యంత సమస్యాత్మక, 162 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, ఏడుగురు డీఎస్పీలు, 39 మంది సీఐలు, 61 మంది ఎస్ఐలు సహా మొత్తం 2,155 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో 13 ఏపీఎస్పీ ప్లటూన్లు, ఏఆర్ పోలీసులతో పాటు అటవీ, విజిలెన్స్, ఎక్సైజ్, రైల్వే శాఖల సిబ్బంది కూడా ఉన్నారు. గత చరిత్రను దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో అదనపు బలగాలను మోహరించారు. 175 రూట్ మొబైల్ బృందాలు, 30 స్ట్రైకింగ్ ఫోర్స్, 30 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఏడు డీఎస్పీ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తాయి. ఎన్నికల నియమావళి అమలుకు 26 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 26 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, 11 శాంతిభద్రతల పికెట్లు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్ ద్వారా కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేపడతారు. ఘర్షణలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు బైండోవర్ చర్యలు తీసుకున్నారు. రాజకీయ నాయకులు, అభ్యర్థులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎన్నికల సంఘం జారీ చేసిన పాసులు లేదా అనుమతి ఉన్న వాహనాల్లోనే ప్రయాణించాలని ఎస్పీ సూచించారు. అనుమతి లేని వాహనాల్లో తిరిగితే వాటిని సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని, అనుమతి లేకుండా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు వేసిన వెంటనే ఓటర్లు ఇళ్లకు వెళ్లిపోవాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇంకు సీసాలు, ఇతర నిషేధిత వస్తువులు తీసుకెళ్లరాదన్నారు. అక్రమ నగదు, మద్యం రవాణాపై తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారం, పుకార్లు వ్యాప్తి చేస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సంధర్భంగా మద్యం దుకాణాలు బంద్

నందికొట్కూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:

ఈ నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపిటీసీ ఎన్నికల సంధర్భంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండల పరిదిలోని మద్యం దుకాణాలకు బంద్ చేయించి సీల్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు, కడుమూరు మండల కేంద్రాలలోని మద్యం దుకాణాలకు సీల్ వేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. అలాగే మండలంలోని కల్లు దుకాణాలు, కల్లు కో-ఆపరేటివ్ సోసైటీలు అన్నింటిని మూసి సీల్ చేసినట్లు సి.ఐ.తెలిపారు. నిభంధనలకు విరుద్ధంగా ఎక్కడా కూడా అక్రమ మద్యం అమ్మకాలు చేయకూడదని, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు.

నేడు జిల్లాలో బ్యాంకులకు స్థానిక సెలవు

: ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నిర్ణయం..
: నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద ఉత్తర్వులు

కర్నూలు, నవంబర్ 04, ప్రభాతవార్త :

ఎంపీటీసీ,జడ్పీటీసీ రెండవ సాధారణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నవంబర్ 5న కర్నూలు జిల్లాలోని అన్ని బ్యాంకు లకు స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. ఏ. సిరి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్-1881 కింద ఈ సెలవు ప్రకటించినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

తుగ్గలి,నవంబర్ 4,ప్రభాతవార్త:

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. బుధవారం తుగ్గలి, గిరిగెట్ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సదుపాయాలపై ఆరా తీశారు. పోలింగ్ కేంద్రాల పరిస్థితిని స్వయంగా పరివవలించివివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలిస్తూ సలహాలు సూచనలు ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఆదిశేషయ్య, ఏఆర్వో విశ్వమోహన్, రవి, రూరల్ సి.ఐ.పెద్దయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిడ్డను తొక్కేసి.. అధికార దుర్వినియోగం చేశారు

: కట్టలు మార్చి విజయం మాది అనడం సిగ్గుచేటు
: నైతిక విజయం మాదే : మాజీ మంత్రి బుగ్గన

డోన్ నవంబర్ 4 ప్రభాతవార్త :

డోన్ మున్సిపాలిటీలో నైతిక విజయం మాదే న నీ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం వైసిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా బీసీ బిడ్డను వైఎస్సార్ పార్టీ ఏర్పాటు చేస్తే అందుకు జీర్ణించుకోలేని టిడిపి నాయకులు కలిసికట్టుగా బీసీ బిడ్డను పోయే చైతన్యను ఓడిపోవడానికి చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టేయానీ పేర్కొన్నారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు వల్ల పట్టణ ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా సజావుగా ఎన్నికలు జరిగి ఉంటే టిడిపికి డిపాజిట్లు గల్లంతు అయి ఉండేదని ఆయన పేర్కొన్నారు బీసీ మహికను టార్గెట్ చేసి అణచివేయడానికి కూటమి ప్రభుత్వం వారు ఇన్ని కుట్రలు కుతంత్రాలు చేయడం దారుణమని పేర్కొన్నారు అదేవిధంగా పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పును బట్టి మూస్తే వైసిపి అభ్యర్థికి దాదాపు పదివేల మూడు వందల ఓట్లు లభించినట్లు అని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా టిడిపి వారు ఇంతా నీ చెప్ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు అదేవిధంగా పట్టణ ప్రజలకు వైఎస్ఆర్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న కూటమి ప్రభుత్వం వారు చేసిన ప్రయత్నాలు పట్టణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు 36 వార్డులలో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించినట్లే న నీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వాలంటరీ విభాగ అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ మల్లికార్జున రెడ్డి బోయ చైతన్య మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ అభ్యర్థులు మాజీ కౌన్సిలర్లు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

పీడీ యాక్ట్ నమోదు చేస్తామని పోలీసుల బెదిరింపులు

పత్తికొండ నవంబర్ 4 ప్రభాతవార్త :

పోలీసుల ఏకపక్ష వైఖరిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం ..పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ఏజెంట్లుగా ఎవరూ కూర్చోకూడదంటూ క్రిష్ణగిరి పోలీసులు బెదిరింపులకు పాల్పడటంపై పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ఏకపక్ష వైఖరిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కృష్ణగిరి జడ్పీటీసీ ఎన్నికల బరిలో టీడీపీ అభ్యర్థి, పార్టీ గుర్తు కూడా లేనప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. వైసీపీ తరపున ఎన్నికల ఏజెంట్లుగా కూర్చుంటే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఏజెంట్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలింగ్ రోజు ఉదయం పోలింగ్ సమయానికి స్టేషన్‌కు రావాలని హెచ్చరించడం ఎంతవరకు సమంజసమని విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు.ఎన్నికల్లో ఏజెంట్లు లేకుండా పోలింగ్

నిర్వహించాలనుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీకి సమాన అవకాశాలు కల్పించాల్సిన పోలీసులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ఒక పార్టీకి అనుకూలంగా, మరో పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమని విమర్శించారు. పోలీసులు తమ ఏకపక్ష వైఖరిని విడనాడి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేయడం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తే ప్రజలు తగిన సమాధానం చెబుతారని, 2029 తర్వాత ఇటువంటి చర్యలకు తీవ్ర రాజకీయ పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

చైర్మన్‌కు ప్రత్యక్ష ఎన్నికలు.. కాక పోయి ఉంటే..?

: నంద్యాల,మున్సిపాల్టి.. వైసిపి ఖాతాలలోనే
: జిల్లాలో పుంజుకున్న వైసిపి

నంద్యాల,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి :

రాష్ట్రంలో ఎంతోఉత్కంఠ భరితముగా సాగిన మున్సపల్ పోరు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టి ప్రభంజమనము సృష్టించింది కాని అదే డైరెక్టు ఎన్నికలు కాక పోయి ఉంటే నంద్యాల మున్సపాల్టి మరో మారు ఐదవ సారి వైసిపి ఖాతాలో పడేదని పరిశీలకులు అంటున్నారు. వివరాలోకి వెళ్లితే రాష్ట్ర వ్యాప్తంగా మున్సపల్ ఎన్నికలు ఎంతో రసవత్తరంగా ముగిశాయి. అందులో బాగంగా నంద్యాల మున్సపల్ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. ఇక్కడ వార్డులు అత్యదికముగా వైసిపి ఖాతాలో జమ కాగా చైర్మన్ అభ్యర్థి విషయంలోలో ఓటర్లు మరో తీర్పు ఇచ్చారు. అందులో చైర్మన్ అభ్యర్థి తెలుగు దేశం పార్టి తరుపున డాక్టరు బాబాన్ 61502 ఓట్లు ఇవ్వగా వైసిపి అభ్యర్థి షేక్ అమీర్ బాషకు 53095ఓట్లు కట్టబెట్టారు,అయితే వార్డులవిషయానికి వచ్చే సరికి అదికారి తెలుగుదేశం పార్టికి బారీ షాక్ ఇచ్చారు ఇందులో మున్సపాల్టిలో మొత్తం 52 వార్డులు ఉండగా తెలుగు దేశం పార్టికి 24 వార్డులు, బిజేకి 1 స్థానము ఇవ్వగా ప్రతిపక్షన పార్టి అయిన వైసిపికి ఏకంగ ఖ27 వార్డుల్లో గెలిపించారు. అంటే ఇక్కడి ఓటరు తీర్పు చాలా విలక్షణంగా ఇచ్చారు. అయితే ఎన్నికల విదానము మార్పు చేయక పోయి ఉంటే నంద్యాల మున్సపాల్టి ఐదవ సారి వైసిపి ఖాతాలో జయ అయ్యేదని పరిశీలకులు అంటున్నారు. ఎన్నికల్లో అదికార తెలుగు దేశం పార్టి యద్దేశ్యగా అదికారి దుర్వినియోగమునకు పాల్పడిన కూడా ఇక్కడి ఓటర్లు మాత్రము తీర్పు చాలా ఘాటుగాఇచ్చారు. అంటే ప్రభుత్వం తెచ్చిన కొత్తం జివో గురించి ఓటర్లకు అంతా తెలిసినట్ల లేదని తెలుస్తోంది. గతంలో చాలా సార్లు వార్డుల గెలిపును బట్టి చైర్మన్ ఎన్నిక జరిగేది. ప్రస్తుతము దీనిని మార్పు చేసి చైర్మన్ అభ్యర్థికి డైరెక్టు ఎన్నికలు ఏర్పాటు చేయడము అలాగే దాని గురించి నంద్యాల సరిఅయిన ప్రచారము లేక పోవడముతో ఓటర్లు ఇలాతీర్పు ఇచ్చారని అంటున్నారు.

నంద్యాల జిల్లాలో పుంజుకున్న వైసిపి

నంద్యాల జిల్లా వైసిపి పార్టి చాలా బారీగా పుంజుకుందని అంటున్నారు. గత సాదారణ ఎన్నికలు అంటే 2024లో నంద్యాల జిల్లాలో ఒక సీటుకు కూడా రాలేదు. జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ స్థానాలను తెలుగు దేశం పార్టి కైవశముచేసుకుంది. అయితే కేవలము3 సంవత్సరాలకు ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. అందులో బాగంగ జిల్లా కేంద్రములో నవంబరు 1వ తేదిన జరిగిన పోలింగులో ప్రజలు అదిక వార్డులు వైసిపికి అంటే 52లో 27 వార్డులు వైసిపి ఖాతాలో జమ కావడము జరిగింది. కాని చైర్మన్ అభ్యర్థి విషయంలో చాల విలక్షణమైన తీర్పుస ఇచ్చారు. అలాగే నంద్యాల జిల్లాలోని నందికోట్కూరులోగతంలో ఎన్నికల్లో తెలుగు దేశం పార్టి అభ్యర్థివిజయంసాదించగా ఇప్పుడు అక్కడ వైసిపి పార్టి అత్యదిక స్థానాలకు కైవశము చేసుకుని జెండా ఎగురవ వేసింది. అలాగే డోన్‌లో చైర్మన్ అభ్యర్థిఎన్నికల చాలా ఉత్కంఠముగా సాగింది. అక్కడ కూడా వార్డులు అదికంగా వైసిపి చేజిక్కించుకోగా ఒక్క చైర్మన్‌అభ్యర్థి మాతము తెలుగు దేశం దక్కించుకుంది అలాగే అదే నియోజక వర్గంలోని బేతంచెర్లలో ఉన్న 28 వార్డులో వైసిపి ఏకంగా 18 వార్డులు చేజిక్కించుకుంది. మిగిలిన 10 స్థానాలను తెలుగు దేశం దక్కించుకుంది. దీనితో అక్కడ నగర పంచాయతీని వైసిపి ఖాతాలో జమ అయింది. ఇలా సాదారణ ఎన్నికల నాటి నుండి నేటికి జిల్లాలో తెలుగు దేశం పార్టి తీరు చాలా దిగజార పోయిందిన పరిశీలకులు అంటున్నారు. మొత్తం మీద నంద్యాలో జిల్లాలో గత ఎన్నికలో జిరో స్థానములోకి పడి పోయిన వైసిపి నేడు చాలా మెరుగు పడి రెండు మున్సపాల్టిలో పాటు అదిక వార్డులను దక్కించుకుంది.